ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

జాతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

తేదీ:10.07.2024 సమయం: 13.10 గంటలు

ముఖ్యాంశాలు

1. రాష్ట్రంలో సంక్షేమ కార్యక్రమాలు అమలు కావడం లేదని కేంద్ర మంత్రి జి కిషన్ రెడ్డి ఆరోపించారు.

2. రుణమాఫీ, రైతు భరోసా పథకాల నుండి సేద్యానికి యోగ్యం కాని భూములను తొలగించాలని శాసనమండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి ప్రభుత్వానికి సూచించారు.

3. రాష్ట్ర ప్రభుత్వం నిధుల సమీకరణ కోసం తప్పుడు మార్గం ఎంచుకుంటుందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీ రామారావు ఆందోళన వ్యక్తం చేశారు.

4. రాష్ట్రంలో రెండు రోజుల పాటు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరించింది.

కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి

రాష్ట్రంలో సంక్షేమ కార్యక్రమాలు అమలు కావడం లేదని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి విమర్శించారు. కేంద్ర మంత్రి ఈ రోజు సికింద్రాబాద్ పార్లమెంట్ పరిధిలోని అంబర్ పేట్లో పర్యటించారు. ఈ సందర్భంగా కిషన్ రెడ్డి మాట్లాడుతూ.. రాష్ట్రంలో ప్రజలు చాలా ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు. సికింద్రాబాద్ పార్లమెంట్ పరిధి లో పలు ప్రాంతాల్లో వీధి దీపాలు వేసేందుకు జీహెచ్ఎంసీ డబ్బు లేదని చెప్పడం విడ్డూరమని

విమర్శించారు. పదేళ్లు అధికారంలో ఉన్నా బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రజలకు రేషన్ కార్డులు ఇవ్వలేదని, అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లో కొత్త రేషన్ కార్డులు ఇస్తామన్న కాంగ్రెస్ ప్రభుత్వం కూడా హామీ అమలుచేయలేదని విమర్శించారు. 2004లో అప్పటి ముఖ్యమంత్రి రాజశేఖర్ రెడ్డి ఇచ్చిన రేషన్ కార్డులు తప్ప.. ఇప్పటి వరకు కొత్త రేషన్ కార్డులు రాష్ట్రంలో ఎవ్వరికీ అందలేదని పేర్కొన్నారు. రేషన్ కార్డులు ఇవ్వకపోవడంతో బీజేపీ ప్రభుత్వం ఇస్తున్న ఐదు కేజీల ఉచిత బియ్యం ప్రజల కు అందడం లేదని పేర్కొన్నారు.

**GUTHA:**

రైతు భరోసాలో సేద్యానికి యోగ్యం కానీ భూములను తొలగించాలని శాసనమండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి సూచించారు. ఆయన ఈరోజు నల్గొండలో విలేకరులతో మాట్లాడుతూ... సంపన్నులు, పన్నులు కట్టే వారిని ఈ పథకం నుంచి తొలగించి అర్హులైన సన్న, చిన్నాకురు రైతులకు ఆర్థిక ప్రయోజనం చేకూర్చవలసి ఉందని అన్నారు. రుణమాఫీ, రైతుభరోసా అర్హులకు మాత్రమే అందవలసి ఉందని ఆయన అభిప్రాయపడ్డారు. కృష్ణా జలాల విషయంలో ఉభయ తెలుగు రాష్ట్రాలు మాట్లాడుకొని భవిష్యత్తులో సమస్యలు లేకుండా పరిష్కరించుకోవాలని ఆయన సూచించారు. సాధ్యం కానీ సమస్యలను కేంద్రం దృష్టికి తీసుకురావడం ఉభయ రాష్ట్రాల ప్రయోజనాలను కాపాడుకోవలసి ఉందని ఆయన అన్నారు. హైదరాబాద్ లో జరిగిన ఉభయ రాష్ట్రాల ముఖ్యమంత్రుల సమమావేశం గత పదేళ్లుగా పరిష్కారం కాని సమస్యలకు మార్గం చూపేదిగా జరిగిందిని గుత్తా సుఖేందర్ రెడ్డి అన్నారు.

PTC, NLG

**KTR**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిధుల సమీకరణ కోసం తప్పుడు మార్గం ఎంచుకుంటుందని బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీ రామారావు ఆందోళన వ్యక్తం చేశారు. తెలంగాణ పరిశ్రమల శాఖకు చెందిన 20 వేల కోట్ల రూపాయల విలువైన 400 ఎకరాల ప్రభుత్వ

భూములను ప్రైవేట్ ఫైనాన్స్ కంపెనీలకు తనఖాపెట్టి 10 వేల కోట్ల రూపాయలు సమీకరించాలని ప్రభుత్వం భావిస్తున్నట్టు తమకు సమాచారం ఉందని తెలిపారు . దీనికి మధ్యవర్తిగా ఒక మర్చంట్ బ్యాంకర్‌ను పెట్టి వారికి 100 కోట్ల రూపాయల కమీషన్ ఇచ్చేందుకు సిద్ధమైందని తారక రామారావు ఆరోపించారు . ఈ చర్య వల్ల తెలంగాణ ప్రగతి శాశ్వతంగా కుంటుపడి, కొత్తగా పెట్టుబడులు, పరిశ్రమలు రాకుండా పోతాయని అన్నారు.

(PN)

**HOSTELS**

మరోవైపు విద్యార్థుల వసతి గృహాలలో ఆహారం విషయంలో నాణ్యతా ప్రమాణాలు పాటించేలా ప్రభుత్వం కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని తారక రామారావు డిమాండ్ చేశారు. ఇటీవల వసతి గృహాలలో జరిగిన ఫుడ్ పాయిజన్ ఘటనలపై ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. భువనగిరి సాంఘిక సంక్షేమ హాస్టల్ లో కలుషిత ఆహారానికి విద్యార్థి జీవితం కోల్పోగా , కోమటిపల్లి హాస్టల్లో 20 మంది విద్యార్థులు అస్వస్థులయ్యారని, సుల్తాన్ పూర్ JNTU హాస్టల్ లో అవాంఛనీయ ఘటనతో విద్యార్థులు ఆందోళన చెందుతున్నారని అన్నారు.

(MSL)

**MANCHIRYALA**

సింగరేణిలో బొగ్గు గనుల వేలం పాటను వ్యతిరేకిస్తూ మంచిర్యాల జిల్లా మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్ కార్యాలయం ఎదుట ఎఐటియుసి ఆధ్వర్యంలో చేపట్టిన రిలే నిరాహార దీక్షలు మూడో రోజుకు చేరాయి. ఏఐటీయూసీ అధ్యక్షులు సీతారామయ్య దీక్షలో పాల్గొని కార్మికులకు సంఘీభావాన్ని తెలిపారు. ఈ సందర్భంగా సీతారామయ్య మాట్లాడుతూ...కేంద్ర ప్రభుత్వం వెంటనే స్పందించి సింగరేణి బొగ్గు గనుల వేలం పాట నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని కోరారు. సింగరేణి సంస్థకే బొగ్గు బ్లాకులను కేటాయించాలని డిమాండ్ చేశారు.

(PTC)

**GHMC**

గచ్చిబౌలి ఫ్లైఓవర్ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని జిహెచ్ఎంసి కమిషనర్ అమ్రాపాలి అధికారులను ఆదేశించారు. శేరిలింగంపల్లి జోన్ పరిధిలో   కమిషనర్ ఆమ్రపాలి విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా గచ్చిబౌలి వద్ద చేపడుతున్న ఫ్లై ఓవర్ నిర్మాణ పనులు ఆమె పరిశీలించారు. నిర్మాణ పనులకు సంబంధించి భూ సేకరణను వేగవంతం చేయాలని ఆదేశించారు. ఐఐటీ జంక్షన్, లింగంపల్లి R U B, మజీద్ బండ పరిసరాలలో ట్రాఫిక్ సమస్యలు ఉత్పన్నం కాని విధంగా అధికారులు సమన్వయంతో కూడళ్లను మరింత సుందరీకరించాలని అన్నారు.

(PTC)

**ASIFABAD**

సంపూర్ణత అభియాన్ ద్వారా నిర్దేశించిన లక్ష్యాలను సాధించడానికి నిరంతరం కృషి చేస్తున్నట్లు ఆసీఫాబాద్ జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారి భాస్కర్ తెలిపారు. సంపూర్ణత అభియాన్ పై ఆయన మాట్లాడుతూ.. గర్భిణులను గుర్తించడంతో   పాటు వారికి పౌష్టికాహారం అందిస్తున్నట్లు తెలిపారు. జిల్లాలోని తిర్యాని మండలం ఆస్పిరేషన్ బ్లాక్ గా ఎంపికైందని కేంద్ర ప్రభుత్వ పథకం కింద వివిధ కార్యక్రమాలు ప్రారంభించినట్లు వెల్లడించారు.

(PTC)

**TS RAINS**

తెలంగాణలో రెండురోజుల పాటు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరించింది. ఆదిలాబాద్ , కొమరమ్ భీం-ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, జయశంకర్ భూపాలపల్లి , ములుగు, భద్రాద్రి కొత్తగూడెం , వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి జిల్లాల్లో అక్కడకడ భారీవర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొంది. మిగతా ప్రాంతాల్లో ఉరుములు , మెరుపులు, ఈదురు గాలులతో కూడిన వర్షాలు కురుస్తాయని తెలిపింది.

PN

**SPL STORY ON NEW CRIMINAL LAWS**

కేంద్ర ప్రభుత్వం భారతీయ న్యాయ సంహిత , భారతీయ నగరిక్ సురక్ష సంహిత , భారతీయ శిక్షా అధినియం మూడు కొత్త క్రిమినల్ చట్టాలను జులై ఒకటవ తేదీ నుండి అమలులోకి తెచ్చింది. పౌరుల హక్కులను పరిరక్షించడం , రూల్ ఆఫ్ లాను నిలబెట్టే క్రిమినల్ జస్టిస్ వ్యవస్థను సృష్టించడం, కొత్త చట్టాల ప్రధాన లక్ష్యం అని కేంద్ర ప్రభుత్వం పేర్కొంది. కొత్త చట్టాల ప్రకారం మహిళల పై లైంగిక వేధింపులకు పాల్పడే వారికి పదేళ్ల పాటు శిక్ష పడే అవకాశం ఉందని విజయవాడ ఏసీబీ రిటైర్డు అడీషనల్ ఎస్ పీ సోమంచి సాయి కృష్ణ తెలిపారు. మహిళలు, చిన్నారులపై జరిగే నేరాలకు సంబంధించి కొత్త చట్టాల్లో ప్రత్యేక అధ్యాయాన్ని కేటాయించారని వివరించారు. మైనర్లను కొనడం , అమ్మడం కూడా నేరంగానే పరిగణించడం జరుగుతోందని అన్నారు.

**బైట్.... సోమంచి సాయి కృష్ణ**

(Shankar)

**CONGRESS**

పబ్లిక్ సర్వీస్ కమిషన్ గ్రూప్ 2 అభ్యర్థులు పరీక్షలు వాయిదా వేయాలనే విషయంలో తొందర పడొద్దని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిరుద్యోగుల పట్ల సానుకూలంగా ఉన్నారని టీపీసీసీ అధికార ప్రతినిధి చనగాని దయాకర్ అన్నారు. గ్రూప్ -2 అభ్యర్థుల విజ్ఞప్తి పట్ల ప్రభుత్వం చిత్తశుద్ధితో వ్యవహరిస్తుందన్నారు. ప్రతిపక్షాల ఉచ్చులో అభ్యర్థులు పడొద్దని ఆయన కోరారు. అభ్యర్థులు గ్రూప్ 2 పరీక్షలకు హాజరు కావడానికి సిద్ధం కావాలన్నారు. డీ ఎస్ సీ పరీక్ష వాయిదా ఉండదని కూడా ఆయన స్పష్టం చేశారు.

Shankar

**WARANGAL**

అమ్మ ఆదర్శ పాఠశాలల అభివృద్ధి పనులను సకాలంలో పూర్తి చేయాలని , వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా అధికారులను ఆదేశించారు. వరంగల్ పట్టణంలోని కరీమాబాద్

ప్రభుత్వ ఉన్నత, ప్రాధమిక పాఠశాలలను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థులతో కొద్ది సేపు మాట్లాడి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయడంతో పాటు నాణ్యమైన విద్యను అందించాలనే లక్ష్యంతో చర్యలు తీసుకుంటున్నామన్నారు.

(PTC)

**SANGAREDDY**

సంగారెడ్డి జిల్లాలో మాతృ, శిశు మరణాలపై కలెక్టర్ వల్లూరి క్రాంతి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కల్లెక్టరు మాట్లాడుతూ... జిల్లాలో మాతృ , శిశు మరణాలు జరుగకుండా పటిష్టమైన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. హై రిస్క్ కేసులు ముందుగానే గుర్తించి , జిల్లాలోని ప్రభుత్వ ఆసుపత్రులకు తరలించి మెరుగైన చికిత్స అందించాలన్నారు.

(PTC)

**SIRCILLA**

రాజన్న సిరిసిల్ల జిల్లాలో మహిళా స్వయం సహాయక సంఘాల బలోపేతానికి స్త్రీనిధి ద్వారా తోడ్పాటు అందిస్తున్నామని జిల్లా డిఆర్డివో శేషాద్రి తెలిపారు. ఇందులో భాగంగా జిల్లాలో పది మీ సేవ కేంద్రాలు మంజూరైనట్టు ఆయన తెలిపారు. ఇప్పటికే జిల్లాలో 112 మీ సేవ కేంద్రాల ద్వారా ప్రజలకు సేవలు అందుతున్నాయని , రాష్ట్ర ప్రభుత్వం ప్రతి గ్రామానికో మీ సేవ కేంద్రం ఏర్పాటు చేస్తుందని తెలిపారు. జిల్లాలోని ప్రభుత్వ కార్యాలయాల ఆవరణల్లో వీటిని ఏర్పాటు చేయనున్నట్లు, ఇందుకు అవసరమైన పరికరాల కోసం స్త్రీ నిధిలో 2.5 లక్షల రూపాయల రుణం మంజూరు చేస్తున్నట్టు తెలిపారు.

(PTC)

**NLG**

నల్లగొండ ప్రభుత్వ వైద్య కళాశాల భవన నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేయాలని కలెక్టర్ సి.నారాయణరెడ్డి ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. పట్టణంలోని SLBC వద్ద నిర్మాణంలో ఉన్న వైద్య కళాశాల నిర్మాణ పనులను కలెక్టర్ తనిఖీ చేశారు. పనుల ఆలస్యానికి గల కారణాలను తక్షణమే పరిష్కారించాలని, నాణ్యతలో ఎక్కడా రాజీపడకుండా నిర్మాణాలను ఆగస్టు 15 నాటికి పూర్తి చేయాలని ఆదేశించారు.

(PTC)